పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం : ఈఓ మూర్తి

విశాలాంధ్ర - హిరమండలం : పరిసరాలను పరిశుభ్రం గా ఉంచు కోవాలని రోడ్లు పై చెత్త చెదారం వేయకూడదని తడి, పొడి చెత్తలను వేరు వేరు గా పారిశుధ్య కార్మికుల కు అందజేయాలని హిర మండలం ప్రజలకు ఈఓ వైఎస్ఆర్ మూర్తి తెలియజేశారు. శుక్రవారం హిరమండలం మేజర్ పంచాయతీలో జిల్లా అధికారులు, ఎంపీడీఓ ఆదేశాలు మేరకు శానిటేషన్ సిబ్బంది తో ఫ్రైడే డ్రై కార్యక్రమం ఈఓ మూర్తి నిర్వహించారు. శుక్రవారం ఉదయం వర్షం తో కూడా పంచాయతీ లో ప్రజలు పారద్రోలిన చెత్త చెదారం ను చెత్త బండిలో ఎత్తించి చెత్త సేకరణ కేంద్రం నకు తరలించారు. ఈ వర్షాకాలంలో చెత్త చెదారంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాలు బారిన పడకుండా కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. పరిసరాల పరిశుభ్రతే నా లక్ష్యం అని ఈఓ మూర్తి సూచించారు.

సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల రుణం తీర్చుకుంటాం

విశాలాంధ్ర - టెక్కలి : టెక్కలిలో శుక్రవారం రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు లకు టిడిపి శ్రేణులు ప్రజలు పౌర సన్మానం కార్యక్రమాన్ని ఘన నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్కలిలో పౌర సన్మానానికి విచ్చేసిన బాబాయి, అబ్బాయిలకు స్థానిక టెక్కలి జగతిమెట్ట ఫ్లైఓవర్ నుండి టెక్కలి జూనియర్ కళాశాల మైదానం వరకు ద్విచక్ర వాహనాలతో భారీ బహిరంగ ర్యాలీగా వెళుతూ వివిధ జంక్షన్ లు వద్ద గజమాలలతో, డప్పులతో, డీజే స్పీకర్ శబ్దాలతో, టపాసులతో టిడిపి నాయకులు, టెక్కలి ప్రజలు ఘన స్వాగతం పలికారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా టిడిపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాయి అబ్బాయిలను పౌర సన్మాన సభ వేదిక వద్దకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ...రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయడంతో పాటు ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ లక్ష్యమని కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలు, పార్టీ కార్యకర్తల ప్రేమాభిమానాలు వెలకట్టలేనివని, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల రుణం తీర్చుకుంటామని బాబాయ్, అబ్బాయ్ ప్రజలకు మాట ఇచ్చారు. అనంతరం, టెక్కలి మండలంలో ఉన్న వివిధ పంచాయతీ టీడీపీ శ్రేణులు, వివిధ సంఘాలు, టెక్కలి ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించుకున్నారు.

పోలాకి గెడ్డకు మరమ్మత్తులు చేపట్టండి

ఎమ్మెల్యే, రమణమూర్తికి నడగాం రైతులు విజ్ఞప్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలో నడగాం పంచాయితీ పరిధిలో వున్న వ్యవసాయ భూములకు పోలాకి గెడ్డ నుండి సాగునీరు రావాలని, అయితే పోలాకి గెడ్డలో జంగిల్ ఎక్కువగా వుండటంతో సాగునీరు రావటం కష్టమవుతోందని నడగాం గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రమణమూర్తి తక్షణమే స్పందించి, వంశధార అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన పోలాకి గెడ్డలో జంగిల్ క్లియరన్స్ చేసి, రైతాంగానికి సాగునీరు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, లుకులాపు కృష్ణమనాయుడు, వంజల రామరాజు, డి.కేశవమూర్తి, డి.జానకి, కె.మోహనరావు, రామయ్య, గొండు అప్పన్న, జనసేన పార్టీ నాయకులు, రుక్కు శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం అమలు చేయాలి

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు పెట్టుబడి సాయంగా ఇరువది వేలు రూపాయలు చెప్పున్న ఇస్తామన్న హామీని తక్షణం అమలు చేయాలని బగాది వాసుదేవరావు డిమాండ్ చేశారు. అయోధ్యపురం సచివాలయం వద్ద ధర్నా జరిపి సచివాలయం అడ్మిన్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి పంపాలని మెమోరండం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతులు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి అన్ని బ్యాంకుల నుండి పంట ఋణాలు ఇప్పించాలని, పంట నష్టం జరిగితే నష్టపరిహారం వర్తింప చేయాలని, వ్యవసాయ కూలీలకు ఏడాదిలో రెండు వందల పనిదినాలు కల్పించాలని, రోజు కూలి ఆరు వందల రూపాయలు చెల్లించాలని, తదితర డిమాండ్లతో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, బొడ్డు సంజీవు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురానికి వంశధార..కేంద్రమంత్రికి రైతుల విన్నపం

విశాలాంధ్ర - సోంపేట : ఇచ్ఛాపురం నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించిన కేంద్ర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు రైతులతో పాటు వివిధ వర్గాల నేతలు జిల్లాలో వంశధార, నాగావళిని అనుసంధానం చేసి ఇచ్ఛాపురం వరకు సాగునీరు సరఫరా అయ్యేలా చూడాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌తో కలిసి ఇచ్ఛాపురం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కంచిలికి చెందిన టీడీపీ సీనియర్ నేత మాదిన రామారావు ఇచ్ఛాపురం వంశధార జలసాధన కమిటీ చైర్మన్ డాక్టర్ ప్రధాన శివాజీ, సోంపేట మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్, చినబాబు తదితరులు కలిసి ఈ వినతిపత్రాన్ని అందజేసి పరిస్థితిని వివరించారు. జిల్లాలో తాగునీటికి నోచుకోక ఇచ్ఛాపురం నియోజకవర్గం అత్యంత దయనీయమైన పరిస్థితిలో ఉందని అన్నారు. సరైన వర్షాలు లేక, పంటలు లేక ఇచ్ఛాపురం ప్రాంతం నుంచి అత్యధికంగా రైతులు, కూలీలు సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం జిల్లాలో నదుల అనుసందానానికి ప్రతిపాదనలు సిద్ధం చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం చేపట్టి వంశధారపై గొట్టా బ్యారేజ్ నుంచి ప్రత్యేక కాలువ ద్వారా నీటిని తరలించేందుకు ఇరిగేషన్ శాఖ ద్వారా ఇప్పటికైనా తగు ప్రయత్నాలు చేయాలని కోరారు.

పున్నపురెడ్డిని పరామర్శించిన తమ్మినేని

విశాలాంధ్ర - ఆమదాలవలస : సరుబుజ్జిలి మండలం మర్రిపాడుకు చెందిన వైయస్సార్సీపి సీని యర్ నాయకులు పున్నపురెడ్డి తవిటి నాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ సభా పతి తమ్మినేని సీతారాం శుక్రవారం సాయంత్రం పున్నపరెడ్డి తవిటినాయుడు ను పరామర్శించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సభా పతి సూచించారు. ఈ కార్యక్ర మంలో జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు వైస్ ఎంపీపీ శివా నంద బాబు బీసీ సెల్ డైరెక్టర్ ముదడ్ల రమణ ఎస్సీ సెల్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు పిఎసిఎస్ అధ్యక్షులు కొవిలాపు చంద్రశేఖర్, సర్పంచులు వీరఘట్టపుకృష్ణ, గౌరి నాయుడు, ఎంపీటీసీలు సూరవరపు సింహాచలం, ఇల్లాకుల సూర్య ప్రకాష్ తదితర వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతాడ వారపు సంత వేలం పాట ఖరారు

విశాలాంధ్ర - ఆమదాలవలస : పురపాలక సంఘ పరిధిలోని చింతాడ వారపు సంత ఆశీలు వసూలు వేలంపాట శుక్రవారం ఖరార్ అయింది. బోర హరనాథ రావు, గొండు వెంకటరమణలు డిడిలు తీసి పాటకు హాజర య్యారు. కమిషనర్ రాము, మేనేజర్, ఆర్ఐ రామారావు ఆధ్వర్యంలో చింతాడ వారపు సంత వేలంపాటను నిర్వహించా రు. గుత్తేదారులు మధ్య ఏడు లక్షల ఏడు వేల రూపాయలకు ప్రారంభమైన పాట 7,19,500 రూపాయలకు బోర నాథరావుకు ఖరారు అయింది. 2022 బి23లో 649000, 23 బి24 లో 803000 అధికారులు వసూలు చేశారు. రెండున్నర ఏళ్లుగా చింతాడ వార పు సంత వేలం పాటకు గుత్తేదా రుల హాజరు కాకపోవడంతో వారం వారం పురపాలక సంఘ అధికారులు ఆశీలు వసూలు చేసేవారు. ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎమ్మెల్యే కూన రవి కుమార్ పురపాలక సంఘ సమీక్షలో ఎందుకు నిర్వహించ లేదని ప్రశ్నించారు. అధికారులు పరిస్థి తుల వివరించడంతో వేలంపాట కు టెండర్ పిలవాలని ఆదేశించ డంతో గుత్తేదారులు శుక్రవారం జరిగిన వేలంపాటకు హాజరై హరనాథరావు ఆశీల వసూళ్ల పాట సొంతం చేసుకున్నారు. ఇది ఇలా ఉండగా చింతాడ సంత శానిటేషన్ స్లీపింగ్ కూడా గుత్తే దారులే నిర్వహించవలసి ఉంటుంది. ఇందుకుగాను వారు మున్సిపల్ అధికారుల నుంచి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఏది ఏమైనప్పటికీ ఎట్టకేలకు నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత వేలం పేట ఖరారు కావడంపై మున్సిపల్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

విద్యార్థులకు నోట్స్‌లు పెన్నులు అందజేత

విశాలాంధ్ర - టెక్కలి : బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ ఆవిర్భవ దినోత్సవం టెక్కలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా టెక్కలి బ్యాంకు మేనేజర్ ప్రసాద్ చేతులు మీదగా బీసీ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్స్ పుస్తకాలు, పెన్నులతోపాటు బీసీ హాస్టల్ విద్యార్థులకు ఫ్యాన్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చక్కగా చదువుకొని మంచి స్థాయిలో ప్రయోజికలు అవ్వాలని అన్నారు. అనంతరం బ్యాంక్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ, అన్ని రంగాల వ్యాపార వర్గాలు అభిన్యతలో భాగ్య స్వామిగా నిలిచేందుకు బ్యాంకు ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్య అభివృద్ధి తోనే దేశాభివృద్ధి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు : విద్యా భివృద్ధీతోనే దేశ అభివృద్ధి సాధిస్తుందని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం జలుమూరు కోన పెంటమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన పుస్తకాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు నుండే విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ఇటు పాఠశాల భవన నిర్మాణాల్లో అటు ఉపాధ్యాయుల నియమాకంలో విద్యార్థుల కోసం సైకిళ్లు, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం ఏర్పాటు అనేక సంక్షేమ పథకాలు విద్యార్థుల కోసం చేపట్టిన ఘనత తెలుగుదేశం నారా చంద్రబాబు నాయుడుదేనని అన్నారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర నాయుడు, ఆ పార్టీ సీనియర్ నాయకులు దుంగ స్వామి బాబు, మండల పార్టీ నేతలు అభిమానులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రమణమూర్తిని సత్కరించిన కళాశాల సిబ్బంది : ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రమాణ స్వీకారం అనంతరం జలుమూరు కళాశాలలో అడుగుపెట్టిన స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ని కళాశాల అధ్యాపకులు సత్కరించి గౌరవించారు. సౌమ్యునిగా పేద, ధనిక బేధం లేకుండా అన్ని వర్గాల వారిని ఒకేలా చూసే మహా వ్యక్తి రమణ మూర్తిని కళాశాల లెక్చరర్లు కొనియాడారు.

చంద్రన్న బీమా తక్షణ సహాయం అందజేత

విశాలాంధ్ర - కవిటి : మండలంలో గల కపాసుకుద్ది గ్రామ పంచాయితీ పరిధిలోని ముత్యా లపేట గ్రామానికి చెందిన పాతిన హరిహరరావు అకాల మృతి చెందగా అతని భార్య అయిన పాతిన లక్ష్మి కి చంద్రన్న భీమా తక్షణ సహాయం10 వేల రూపాయలు గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ సతీష్, తెలుగుదేశం నాయకులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ చంద్రన్న బీమా తక్షణ సహాయంతో పేదల పాలిట వరం లాంటిదని అన్నారు. మిగిలిన 90 వేల రూపాయలు నామిని లక్ష్మి అకౌంట్లో జమ చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రెయ్యి నారాయణ రావు, కోనారి కృష్ణారావు, పొల్లాయి హరిహరరావు, దున్న శివాజీ, రేయ్యి శ్రీను, రెయ్యి రమేష్, పాతిన పాపా రావు, డి సతీష్, రెయ్యి ధనరాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో ఉత్సాహంతో ముందుకు సాగాలి

జాయింట్ కలెక్టర్ నవీన్

విశాలాంధ్ర - కవిటి : వ్యాపార అభివృద్ధి చూసుకుంటూ సామాజిక సేవలో మరింత ఉత్సాహంతో ముందుకు దూసు కెళ్లాలని జాయింట్ కలెక్టర్ నవీన్ అన్నారు. ఈ సందర్భంగా ఉద్దానం ఫోటోగ్రఫీ అసోసియేషన్ సేవా రంగంలో మరింత ముందుకు సాగాలని అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ప్రోత్సహిస్తూ గత సంవత్సరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా చేసిన రక్తదాన శిబిరం ను ఉద్దేశించి ఉద్దానం ఫోటోగ్రఫీ అసోసియేషన్ ను శ్రీకాకుళం జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ చేతుల మీదుగా ఉద్దానం ఫోటోగ్రఫీ అసోసియేషన్ సభ్యులకు జిల్లా కేంద్రంలో సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. ఈ మేరకు అన్ని సామాజిక సేవలో పాల్గొని అసోసియేషన్ని ముందుకు నడిపిస్తున్న కార్యవర్గానికి అసోసియేషన్ అభివృద్ధి బాటలో నిలిపిన అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్దానం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యదర్శి దుగాన శ్యాం బాబు, సహాయక కార్యదర్శి గౌరీ శంకర్, ముఖ్య సభ్యులు పత్రి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గౌతు శిరీషను కలిసిన డిసిటిఓ

విశాలాంధ్ర - పలాస : కాశీబుగ్గ వాణిజ్య పన్నుల శాఖ అధికారి శ్రీనివాస రావు, అదనపు పన్నుల శాఖాది . కారిణి శ్వేతలు శుక్రవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీడిపప్పు వ్యాపారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్ గుప్తా, శాసనపురి మురళి, సప్ప నవీన్, తంగుడు రవిశంకర్, డొక్కరి శంకర్‌లు ఉన్నారు.

రెల్లివలసకు రహదారి సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని పారశిల్లి పంచాయితీ రెల్లివలస గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని పారశిల్లి గ్రామ పెద్దలు, డబ్బీరు కిషోర్‌చంద్ పట్నాయిక్, సర్పంచ్, పంచాయితీ సర్పంచ్, డబ్బీరు కిరణ్‌చంద్ పట్నాయిక్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తికి పారశిల్లి పంచాయితీ నుండి తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు సుమారు 200మందికి పైగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా కిషోర్‌చంద్ పట్నాయిక్ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ళుగా రెల్లివలస గ్రామానికి ఎటువంటి బి.టి రహదారి, సి.సి రహదారి లేకపోవటంతో నేటికీ రెల్లివలస గ్రామ ప్రజలు మట్టి రహదారిపైనా ప్రయాణం చేస్తున్నారని, వర్షాకాలంలో రహదారి బురదమయంగా మారి, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే వ్యవసాయానికి సంబందించి మెయిన్ గెడ్డలు ఎల్-13, ఎల్-14 ఛానెల్స్‌లో పెరిగిపోయిన పిచ్చిమొక్కలను, గుర్రపుడెక్కలను తొలగించి సాగునీరు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ విషయమై స్పందించిన ఎమ్మెల్యే, రమణమూర్తి మాట్లాడుతూ పారశిల్లి పంచాయితీ అంటే నాకు ప్రత్యేకమైన అభిమానమని, తప్పకుండా రెల్లివలస గ్రామానికి బి.టి.రహదారి నిర్మాణం చేపడతామని, వ్యవసాయానికి కాలువల్లో పూడిక తొలగించి సాగునీరు అందేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారశిల్లి పంచాయితీ మాజీ సర్పంచ్, భైరి రామారావు, సింహాచలం, గంగు చలపతిరావు, పంచాయితీ వైస్ సర్పంచ్, గొండు మధు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీ రూ.600లకు పెంచాలి

విశాలాంధ్ర - పలాస : ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు రోజు కూలీ రూ. 600 లకు పెంచాలని, వర్షాభావ పరిస్థితుల వలన వ్యవసాయ పనులు దొరకటం లేదని, ఉపాధి పని 200 రోజులకు పెంచాలని ఎపి జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్,ఎన్ గణపతిలు డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం పలాస మండలం మాకన్నపల్లి సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ సిహెచ్ సోను, కాశీబుగ్గ గాంధీనగర్ సచివాలయం ఎడ్మిన్ లావణ్య కుమార్ కు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే అసంపూర్తిగా ఉన్న బిల్లులు చెల్లించాలని, గత ఏడాది ఖరీఫ్‌కు సంబంధించిన కరువు, తుఫాన్ లతో నష్టపోయిన రైతులకు పంటల బీమా పరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 20,000 రూపాయలు రైతులకు పెట్టుబడి సాయం గా ఇస్తానని హామీ ఇచ్చారని, ఖరీఫ్ కాలం ప్రారంభం కావస్తున్న ఇచ్చిన హామీను అమలు చేయలేదన్నారు. విద్యుత్ మోటార్లు పెట్టేందుకు తెచ్చిన ప్రభుత్వ జి. ఓ, నెం. 22 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు గార రుద్రయ్య, జుత్తు నరేష్, కిషోర్, బత్తిని తేజ, అప్పలస్వామి, పాతిన త్రినాథ్, జి.ఉమాపతి, పోతనపల్లి సాయి, తెప్పల కార్తీక్, ఎ.వీరాస్వామి, వి.కృష్ణారావు పాల్గొన్నారు.

పాడి పశువులలో లంపి స్కిన్ వ్యాధి (ముద్ద చర్మ వ్యాధి) అత్యంత ప్రమాదకరం

విశాలాంధ్ర - మందస : లంపి స్కిన్ వ్యాధి పాడి పశువులు మధ్య వేగంగా వ్యాప్తి చెందే లక్షణం కలిగి ఉండి రైతులకు ఆర్థికంగా నష్టం కలిగించే అతి ప్రమాధాకర మైన వైరల్ వ్యాధి అని మందస మరియు హరిపురం పశువైద్యాధికారులు డా. దువ్వాడ శ్రీకాంత్ డా. కిల్లి ఉమభారతిలు అన్నారు. శుక్రవారం విలేకరుల తో వారు మాట్లాడుతూ ఈ వ్యాధి ప్రధానంగా ఆవు జాతి పశువులో కనిపిస్తుందని, అన్ని వయసు పశువులకు ఈ వ్యాధి సోకుతుందన్నారు. ఈ వ్యాధి ముఖ్యంగా వేడి మరియు తేమతో కూడిన వాతావరణం ఉన్న నేలలో, పశువులను ఆశించే కీటకాల ద్వారా ఎక్కువగా వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యాధి సోకిన పశువులకు తీవ్ర జ్వరంతో బాధపడుతూ, కళ్ళు ముక్కు నుండి స్రావాలు కారుతూ ఉంటాయని, కొన్ని పశువులలో నోటి నుంచి చోంగ కూడా కారుతూ ఉంటుందన్నారు. ఈ వ్యాధి తీవ్రంగా ఉన్న పశువుల్లో శరీరం అంతటా నొప్పితో కూడిన కణతలు/బొడిపెలు ఏర్పడతాయని, చర్మం బిగుతుగా ఉండే ప్రాంతాలైన కాళ్లు, తోక వంటి ప్రదేశాల్లో రెండు మూడు కడతలు కలిసి ఒక పెద్ద పొరవలే చర్మం ఊడిపోయి పెద్ద పెద్ద గాయాలు ఏర్పడి పశువులు తీవ్ర ఇబ్బంది గురవుతాయని తెలిపారు. ఈ వ్యాధి సోకిన పాడి పశువుల్లో పాల దిగుబడి గణనీయంగా తగ్గడం తోపాటు కొన్నిసార్లు మరణాలు కూడా సంభవిస్తాయన్నారు. ఈ వ్యాధి నివారణకు మండలంలో 12,400 డోసుల లంపి స్కిన్ వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయని ఈ నెల 20 నుండి ఆగష్టు 18వ తేదీ వరకు రైతు సేవా కేంద్రాల సిబ్బంది ద్వారా ఈ వ్యాధినిరోధక టీకాలను ఉచితంగా వేయబోతున్నామని తెలియజేసారు. కనుక పాడి రైతులు ఈ ముద్ద చర్మ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండి, వ్యాధి రాకుండా నివారణకు ముందస్తు టీకాలను తమ పశువులకు సమీప రైతు సేవా కేంద్రాల ద్వారా వేయించుకోవాలని వారు సూచించారు.

ఆర్మీ జవాన్‌కు నివాళులర్పించిన బాలలు, యువకులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్ర గ్రామానికి చెందిన డొక్కరి రాజేష్ కు మరువాడ పంచాయతీ, యం మరువాడ గ్రామానికి చెందిన బాలలు, యువకులు శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. రాజేష్ అమర్ రహే, దేశ రక్షకుడా అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. అమరవీరుడు రాజేష్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొవ్వొత్తులన వెలిగించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెరైన్ పోలీస్ కానిస్టేబుల్ కొమర కృష్ణారావు, యం శ్రీనివాస్, రాంబాబు, స్థానిక యువకులు బాలలు గ్రామస్తులు పాల్గొన్నారు.

వాబ పాఠశాలను పునః ప్రారంభించండి : సర్పంచ్ భీమారావు

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం అన్నుపురం పంచాయతీ వాబ గ్రామంలో గత ప్రభుత్వ కాలంలో పునర్విభజన భాగంలో పాఠశాల చదువులను నిలుపుదల చేశారు. 13 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలను పున ప్రారం భించాలని అన్నుపురం సర్పంచ్ తాడేల భీమారావు అధి కారులను పాలకులను కోరారు. నాలుగు సంవత్సరాలుగా మూతపడిన ఈ పాఠశాలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సారవకోట పాఠశాలలో విలీనం చేయడంతో రోజు వెళ్లి వస్తున్నారని భీమారావు అన్నారు. పిల్లల వయసులు చూసిన మూడు కిలోమీటర్లు నిత్యము రెండు వైపులా ఆరు కిలోమీటర్లు ఎలా నడిచి వస్తారని వర్షాకాలంలో గాలులు, ఉరుములు, మెరుపులు గర్జనలు కొన్ని సందర్భాల్లో పిడుగులు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున పాఠశాల పిల్లలను రక్షించేందుకు పాఠశాలను ప్రారంభించాలని ఆయన వేడుకుంటున్నారు.

పోష్ చట్టంపై అవగాహన

విశాలాంధ్ర - టెక్కలి : పోష్ చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ అధికారులు అన్నారు. ఈ సందర్భంగా టెక్కలి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పోష చట్టంపై మహిళా ఉద్యోగాలకు ఐసిడిఎస్ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిఓ శోభారాణి మాట్లాడుతూ మహిళలకు పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు పై పోష చట్టం రక్షణ కల్పిస్తుందని అన్నారు. ఈ చట్టంపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో పనిచేస్తున్న ప్రతి మహిళకు ఈ చట్టం వర్తిస్తుందని తెలిపారు. పనిచేసే ప్రదేశాలలో ఎవరైనా మహిళలు వేధింపులకు గురైతే మండల స్థాయిలో అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అనంతరం మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.విజయలక్ష్మి, ఏటిహెచ్ వి.రమణమూర్తి, పలువురి మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఒక్క అధికారి...మూడు హాస్టళ్లు

వార్డెన్‌కు శిరోభారం...విద్యార్థులకు చాలా దూరం

విశాలాంధ్ర - సోంపేట : వెనుకబడిన తరగతుల విద్యార్థుల వసతి గృహాల నిర్వహణ ప్రసహనంగా మారుతోంది. జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో అధికారుల నియామకాలు ఇష్టా రాజ్యంగా జరిపి చేతులు దులుపేసుకోవడంతో మారుమూలల ఉన్న వసతి గృహాల నిర్వహణ అత్యంత దయనీయంగా మారుతోంది. దీనికి ఉదాహరణ కంచిలి మండలం ఎంఎస్‌పల్లి కవిటి మండలం, రాజపురం, కాశీబుగ్గ మున్సిపాలిటీలో పలాస బిసి వసతి గృహ నిర్వహణ చెప్పవచ్చు. ఈ మూడు వసతి గృహాలకు ఒక్కరే వార్డెన్ కావడం మూడు హాస్టళ్లలో విద్యార్థులకు న్యాయం చేయలేని పరిస్థితి నెలకొనడంతో ఆయా హాస్టళ్లలో అందుతున్న సౌకర్యాలు, విద్యార్థుల చదువులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఒక్కొక్క హాస్టల్ నిర్వహణకు ప్రతి ఏటా ప్రభుత్వం లక్షలాది రూపాయలు కేటాయిస్తున్నప్పటికి సిబ్బంది కొరత కారణంగా వసతి గృహ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించి ప్రభుత్వ లక్ష్యానికి గండి కొడుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పైన పేర్కొన్న మూడు హాస్టళ్లకు సంబంధించి పలాసలో జూనియర్ కళాశాల విద్యార్థుల వసతి గృహంలో సంక్షేమాధికారిగా పని చేస్తున్న ఉపేంద్రకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎంఎస్‌పల్లి వసతి గృహ బాధ్యతలతో పాటు 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజపురం వసతి గృహ బాధ్యతలు కూడా అప్పగించడం గమనిస్తే పరిస్థితి ఎంత దయ నీయంగా ఉందో ఊహించవచ్చు.

అందు లోను అటు రాజపురం, ఇటు ఎంఎస్‌పల్లిలో వసతి గృహాల విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉండడం మరో విశేషం. తరచూ ఉదయం నుంచి రాత్రి వరకు వసతి గృహ బాధ్యతలు నిర్వహించాల్సిన సంక్షేమాధికారి మూడు హాస్టళ్లకు ఎలా న్యాయం చేయగలరని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తు న్నారు. ఇదే విషయమై ఇటీవల ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ నియోజకవర్గ స్థాయిలో వసతి గృహాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉపేంద్రను పలాస నుంచి రాజపురం వరకు మూడు హాస్టళ్లకు బాధ్యతలు అప్పగించడం పట్ల తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తూ జిల్లా అధికారుల తీరుపై తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజపురం హాస్టల్‌కు దగ్గరలో పీకే పాలెం హాస్టల్ వార్డెన్ ఉన్నప్పటికి ఆయనకు అప్పగించకుండా రాజపురం బాధ్యతలను పలాస వసతి గృహ అధికారికి కేటాయించడంలో ఆంతర్యం ఏమిటో ఉన్నతాధికారులకే తెలియాలి. అసలే హైస్కూల్ విద్యలో 9, 10 తరగతులు ఎంతో కీలకంగా మారిన పరిస్థితుల్లో నిరంతరం ఆయా హాస్టళ్లలో వార్డెన్ లేకుండా వంట మనిషే పెద్దదిక్కుగా మారిన పరిస్థితులు నెలకొన్నాయి. దీనిపై జిల్లా బీసీ సంక్షేమాధికారితో పాటు జిల్లా కలెక్టర్ దృష్టి సారించి హాస్టల్‌లో విద్యార్థులకు ఇప్పటికైనా న్యాయం చేయాల్సిన అవసరం ఉందని ఎంఎస్‌పల్లి, రాజపురం గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మార్కెట్ జంక్షన్‌లో మరో షాపులో చోరీ

విశాలాంధ్ర - మందస : స్థానిక మార్కెట్ జంక్షన్ లో గల ఆచార్య జ్యుయెలరీ షాపు లో గురువారం అర్ధరాత్రి దాటిన వేళ చోరీ జరిగింది. షాపు యజమాని ఏ.మురళి ఆచారి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం రోజు వారీగా షాపును తెరచిన సమయంలో దుండగులు చోరీకు పాల్పడినట్లు గమ నించడం జరిగిందన్నారు. షాపులో పూజకు ఉపయోగించే వెండి విగ్రహాలు, ముక్కు పుడకలు, పలు రకాల వెండి వస్తువులు మొత్తం కలిపి సుమారు రు.60,000 విలువ చేసే వెండి ఆభరణాలు చోరీ కాబడ్డాయని తెలిపారు.అదే విధంగా మూడు సీసీ కెమెరాలను కూడా అగంతకులు ఎత్తుకు వెళ్లారన్నారు. ఈ సంఘటనతో వ్యాపారస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మందస పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరిస్తున్నారు.వరుస దొంగతనాలు చోటు చేసుకోవడంతో మందస వ్యాపారస్తుల సంఘం శుక్రవారం మార్కెట్ జంక్షన్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మందస ఎస్ఐ బి.అనిల్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారస్తులు మాట్లాడుతూ గత నెల 6వ తేదీన మార్కెట్లో రెండు కిరాణా షాపులు, మెడికల్ షాపులు దొంగతనానికి గురయ్యాయని తెలిపారు. అది మరవక ముందే మరల ఆచార్య జ్యుయెలరీ షాపులో దొంగతనం చోటు చేసుకోవడంతో భయభ్రాంతులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తపరిచారు. దొంగతనాల నివారణకు చర్యలు తీసుకొని వ్యాపారస్తులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కిల్లం శెట్టి నరేష్, బరాటం జయప్రకాష్, వడ్డి గోపాలకృష్ణ తదితర వ్యాపారస్తులు ఉన్నారు.

పండగలా జనసేన పార్టీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తల కోసం ఆ కుటుంబాలకు భరోసా గా నెలకొల్పిన సభ్యత్వ నమోదు కార్యక్రమం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ప్రారంభించడం జరిగిందని మాజీ మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు అన్నారు. శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత ఆదేశాల మేరకు ఒక వండగల నమోదు కార్యక్రమం చేస్తున్నామని, జనసేన కార్యకర్త తప్పకుండా నమోదు చేసు కోవాలని కోరారు. ప్రమాదానికి లోనైనా ఆ కుటుంబానికి భద్రత చేకూర్చే విధంగా రూప కల్పన చేయడం జరిగిందని, ఐదు లక్షల జీవిత బీమా, 50వేల ప్రమాద బీమా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు కేదారి, మనిల్ కుమార్ అలజంగి, దేవ్, వజ్రపుకొత్తూరు మండలం జడ్పిటిసి ప్రతినిధి పుక్కళ్ళ ఉమా మహేష్ (శంకర్) పాల్గొన్నారు.

పట్టుదలతో శ్రమిస్తే విజయాలు సొంతమవుతాయి

- జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి

- జిల్లా ఎస్పీని కలిసిన ఎస్సీ ఎస్టీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : కష్టపడి పని చేస్తూ పట్టుదలతో శ్రమిస్తే విజయాలు సాధించవచ్చునని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు గంజి ఎజ్రా మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా ఎంతో ప్రశాంతమైనదని, ఈ జిల్లాలో విధులు నిర్వహించిన ఎస్పీలు ఉన్నత స్థానంలో ఉన్నారని చెప్పారు. ఎస్పీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తనకు పత్రికలు చదవడం అంటే ఎంతో అభిలాష అని చెప్పారు. జర్నలిస్టు వృత్తి ఎంత పవిత్రమైనదని మీరు అందించే వార్తలే సమాజంలో చైతన్యం తీసుకొస్తుందని వివరించారు. తనకు చిన్నప్పటి నుంచి ఏదైనా కష్టపడి సాధించుకోవడం ఇష్టమని, ఆ ప్రయత్నంలోనే ఉన్నతమైన స్థితిలో స్థిరపడాలని ఆకాంక్షించానన్నారు. తనకు ఐపీఎస్ రావడం అదృష్టంగా భావిస్తున్నానని జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. యువత తప్పుదు దారుల వైపు మరలకుండా కష్టపడి చదివితే ఉన్న స్థితిలో ఉండి భవిష్యత్తును ప్రశాంతమయంగా చేసుకోవచ్చని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు పిన్నింటి అప్పన్న, గొల్లపల్లి నందేశ్, కే నారాయణ మూర్తి, సీ హెచ్ గణపతి, బలగమోహన్, ఆకుల కృష్ణ, బమ్మిడి వేణుగోపాల్, జి మణికుమార్, చంద్రమోహన్, బాలకృష్ణ, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

మంత్రి చొరవతో కదిలిన కోడి రామ్మూర్తి స్టేడియం పనులు

హర్షం వ్యక్తం చేసిన రొక్కం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : జిల్లా కేంద్రంలో కోడి రామ్మూర్తి స్టేడియం పనులు ఏడాదిలోగా పూర్తి చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించటం పట్ల జిల్లా తెలగ సంక్షేమ సంఘం అధ్యక్షులు రొక్కం సూర్య ప్రకాష్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆ స్థలంలోనే ఎన్నోసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సభా వేదిక సాక్షిగా ఎన్నో కోట్లు కేటాయించామని చెప్పడం జరిగినప్పటికీ రూపం దాల్చలేదన్నారు. ప్రపంచ పేరుగాంచిన కోడి రామ్మూర్తి తెలగ కులానికి చెందినవాడు కాబట్టే గత ప్రభుత్వంలో మోక్షం పొందలేదని, అదే స్టేడియం వేరే కులంలో పుట్టిన వ్యక్తి పేరు ఉన్నట్లయితే ఏనాడో పూర్తయ్యేదన్నారు. ఎందుకంటే జిల్లాలో సుమారుగా 1 లక్ష 70 వేలు పైచిలుకు ఓటు బ్యాంకు ఉన్న తెలగ కులం అయినప్పటికీ చిన్న చూపుతో పక్కన పడేశారన్నారు. శ్రీకాకుళం జిల్లాను ప్రపంచ పటంలో పేరు తెచ్చినటువంటి తెలగ కులానికి చెందిన కోడి రామ్మూర్తి స్టేడియం నిర్మాణం విస్మరించడం గత ప్రభుత్వానికి తగదన్నారు. ఇప్పటికైనా కులాలకు, పార్టీలకు అతీతంగా స్టేడియం నిర్మాణం అతివేగంగా పూర్తి చేసుకునే దిశగా ఆలోచన చేస్తున్నటువంటి మంత్రి అచ్చెన్నాయుడు కి మా తెలగ కులం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. శ్రీకాకుళం నుండి ఆమదాలవలస రహదారికి అత్యవసరంగా కోటి రూపాయలు నిధులు కేటాయించడం, అలాగే వంశధార చివర ఆయకట్టు వరకు నీరు పంపించే విధంగా 90 లక్షల నిధులు కేటాయించడం, సంతబొమ్మాలి మండలం మూలపేట పోర్టు త్వరిత గతిన పూర్తి చేసి అక్కడ మినీ ఎయిర్పోర్ట్ నిర్మాణం జిల్లాకే శుభ సూచకం, చరిత్రాత్మకం అని రొక్కం హర్షం వ్యక్తం చేశారు.

ఖాదీ వస్త్రాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఖాదీ వస్త్రాలను ఆదరించి చేనేతకారులను అండగా నిలవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ పిలుపునిచ్చారు. ఇల్లిసిపురంలోని గ్రామ స్వరాజ్యసంఘం ఖాదీ ధామ్ ఆవరణలో ఆధునీకరించిన ఖాదీ గ్రామోద్యోగ్ బాండార్ ను శుక్రవారం ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాదీ ఉత్పత్తులను అయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆధునిక వస్త్ర ప్రపంచంతో పోటీ పడుతూ ఖాదీ పరిశ్రమ మనుగడ సాగిస్తోందన్నారు. యువత ఖాదీని ఆదరించాలని, తద్వారా చేనేతలకు అండగా నిలబడచ్చని అన్నారు. స్వతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించడంతో పాటు ప్రపంచ ప్రాఖ్యాతి గాంచిన ఖాదీ పరిశ్రమకు పూర్వవైభవం తెచ్చే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల కమీషన్ డైరెక్టర్ ఎస్. గ్రీప్, అసిస్టెంట్ డైరెక్టర్ షేక్ మొహమ్మద్ నాస్, గ్రామ స్వరాజ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రాణాలు విలువైనవి... కాపాడుకుందాం

ఎంఎల్ఎస్ఏ ఛైర్మన్ పరేష్‌కుమార్

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : వ్యక్తి జీవితంలో చిన్నపాటి నిర్లక్ష్యం ప్రాణాలను బలిగొంటుందని స్థానిక మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు జూనియర్ సివిల్ జడ్జి పి.పరేష్‌కుమార్ అన్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సూచనలతో న్యాయసేవా సంస్థ ఆదేశాల మేరకు స్థానిక మండల న్యాయసేవా సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదులు, విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. న్యాయమూర్తితో పాటు న్యాయవాదులు శిరస్త్రాణాలు చేత పట్టుకుని ప్రదర్శిస్తూ హెల్మెట్లను తప్పక వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కోర్టు వద్ద నుంచి ప్రారంభించిన ర్యాలీ పట్టణంలో మెయిన్‌రోడ్డు, దాసన్నపేట కూడలి, రథంవీధి, పంజా జంక్షన్, ఆసుపత్రి రోడ్డు మీదుగా కోర్టు వరకూ సాగింది. హెల్మెట్లు లేని ప్రయాణం ప్రమాదకరమని, చట్ట రీత్య నేరమని నినాదాలు చేసారు. రోడ్డుపైకి ద్విచక్ర వాహనాలతో కుటుంభ సభ్యులు వెళ్ళేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్లు తీసుకెళ్ళమని గుర్తు చేయడం వల్ల ప్రమాదాల నుండి వారిని కాపాడుకోగల్గుతామని విద్యార్థులకు హితవు పలికారు. సాధారణ ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్ల బద్రత కోసం స్క్రీన్‌గార్డులకు ఇచ్చే ప్రాధాన్యత ప్రాణాలు కాపాడే హెల్మెట్లకు ఇవ్వడం కూడా అవసరమని తెలిపారు. హెల్మెట్ల వినియోగంపై చేపట్టిన చైతన్య ర్యాలీలో భారీ సంఖ్యలో స్థానిక ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సామాజిక బాధ్యతతో కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను న్యాయమూర్తి అభినందించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.రమణయ్య, ప్యానెల్ అడ్వకేట్స్ ఎన్వీఎస్ రంగారావు, నాగరాజ్ పాత్రో, గిన్న సీతయ్యలతో పాటు జె.కామేష్, ఏ.భైరాగి, బి.జగ్గారావు, ఎస్. లక్ష్మీనారాయణ, ఎన్సీ సాహూ, బి.జి గోవిందరావు, భగవాన్‌దాస్, పి.ప్రహ్లాద్, ఇతర బార్‌లకు చెందిన కాళీ ప్రసాద్, ఎం.కె.సామంత్, వేణుగోపాల్, యువసూర్య ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఎం. రాంబాబు, కవిటి సబ్ ఇన్స్పెక్టర్ కె.రాము, ఏ.ఎస్.ఐలు గోపాలకృష్ణ, సోమేశ్వర రావు, హెచ్.సి కె కామేశ్వర రావు, ఎస్.ఈ.బి సిబ్బంది శ్రీనివాస్‌రావు, టౌన్ రూరల్ పోలీసు సిబ్బంది సురేష్, డిల్లి రావు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆ యువకుడి అవయవములు సజీవం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి అవయువులు దానం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : రోడ్డు ప్రమాదంలో అతను మరణించిన అతని అవయువులు మాత్రం సజీవంగానే ఉన్నారు. వారి గోవిందపురం పంచాయితీ జొన్నల పాడు గ్రామానికి చెందిన చల్ల శ్రీనివాసరావు (26) నరసన్నపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పని చేస్తున్నాడు. విశాఖలోని ఒక ఆసుపత్రిలో ఉన్న వ్యక్తిని నరసన్నపేట తీసినట్లు ఈ నెల 14వ తేది నాలుగు గంటల సమయంలో పెద్దపాడు సమీపంలోని కేంద్రీయ విద్యాలయం వద్ద లారీ ఢీ కొట్టడంతో వెంటనే చికిత్స కోసం జెమ్స్ అన పత్రిక జరిగింది.వారం రోజులుగా కోమాలో ఉన్న శ్రీనివాసరావు బ్రెయిన్ డెడ్ కావడంతో ఆయన అవయువులను దానం చేసేందుకు ముందుకు వచ్చారు.దీంతో శుక్రవారం ఆయన కిడ్నీ ఇచ్చారు. లీవర్ హర్ట్ తో పాటు ఇతర అవయువులను దానం చేశారు. శ్రీనివాసరావు అంత్యక్రియలు శుక్రవారం గ్రామంలో జరిగాయి. శ్రీనివాసరావు తల్లిదండ్రులు చల్ల, మల్లేను, అప్పమ్మలకు ఇద్దరు కుమారులు పెద్దకుమారుడు సూర్యనారాయణ కాగా చిన్నవాడు శ్రీనివాస్ అవివాహితుడు గ్రామంలో ఎవరికైనా వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వారికి వైద్య సేవలు అందించడంతో ముందుండే శ్రీనివాసరావు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సర్పంచ్‌లు రెడ్డి అప్పన్నగూట్ల మల్లేశ్వరరరావులు పాల్గొన్నారు.

పొందూరు ఖాదీపై వీడియో పోటీలు

విశాలాంధ్ర - పొందూరు : ప్రపంచప్రఖ్యాత పొందూరు ఖాదీవస్త్రాలకు మరింత ప్రాచుర్యం కలిగించేందకు టీడీపీ (కూటమి) ప్రభుత్వం కంకణం కట్టుకుంది. దీంతో పొందూరు ఖాదీ ప్రక్రియ విశిష్టతపై వీడియో పోటీలను నిర్వహించేందుకు నిర్ణయించుకుంది. ఈ ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ పోటీలను రాష్ట్ర చేనేత జౌళ్ళశాఖ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించేందుకు సిద్ధమైంది. ఖాదీవస్త్రాలు పై తీసిన వీడియోలను మంగళగిరిలోని రాష్ట్ర చేనేత జౌళ్లశాఖ కార్యాలయానికి ఆర్టీస్టు 1వ తేదీలోగా పంపించాలని అధికారులు తెలిపారు.

ప్రారంభమైన బీఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ బీఈడీ కళాశాలల విద్యార్థుల మొదటి సెమిస్టర్ పరీక్షలు జిల్లాలోని 6 కేంద్రాల్లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు 1220 మంది విద్యార లు హాజరయ్యారు. ఈ పరీక్షలు 25వ తేదీ వరకు జరుగుతాయి. కాగా, నాలుగో సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 30వ తేదీన ప్రారంభమవుతాయి.

టీడీపీలోకి చేరిన హడ్కోకాలనీ వైసీపీ కుటుంబాలు

విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో హడ్కో కాలనీకి చెందిన వైసిపి కుటుంబాలు శుక్రవారం టిడిపిలోకి చేరారు. కాలనీకి చెందిన కుంచె నారాయణమూర్తి, మల్లేశ్వరరావు, మామిడి సింహాచలం వైసిపిని వీడి టిడిపిలోకి చేరగా, ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి వారికి పార్టీ కండువాలు కప్పి, టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హడ్కో కాలనీ వార్డు మెంబర్, బతకల సంతోషి, టిడిపి ప్రతినిధులు, సదాశివుని రాంబాబు, గొద్దు చిట్టిబాబు, బోయిన సతీష్, శిమ్మ చంద్రశేఖర్, కింజరాపు రామారావు, బలగ భారతి, గుణుపురం రామలక్ష్మీ, సరిపల్లి మధు, బలగ ప్రహర్ష, గుడ్ల శ్రీరాములు, బతకల గోపి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఎల్బీ పరీక్షా ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, అనుబంధ న్యాయ కళాశాలల్లో చదువుతున్న ఎల్ఎల్బీ విద్యార్థుల పరీక్షా పలితాలను వర్సిటీ అధికారులు శుక్రవారం విడుదల చేశారు. మూడేళ్ల లా కోర్సులో మూడో సెమిస్టర్కు 91కు 84 మంది ఉతీ ర్ణులయ్యారు. ఐదేళ్ల లా కోర్సులో మూడో సెమిస్టర్లో 29కు 20 మంది, ఆరో సెమిస్టర్లో 20కు 18 మంది, ఏడో సెమిస్టర్లో 23కు 21 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫలితాల వివరాలను వర్సిటీ వెబ్సైట్, జ్ఞానభూమి పోర్టల్ లో అందుబాటులో ఉంచామని డీన్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ తెలిపారు.

పలాస కిడ్నీ ఆసుపత్రికి ఫార్మసీ ఆఫీసర్స్ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర - పలాస : ప్రభుత్వ జీఓ ప్రకారం పలాస కిడ్నీ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ పోస్ట్ ఒకటి, ఫార్మసీ ఆఫీసర్స్ మూడు పోస్టులు భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ ఆఫీసర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనేల .గోపాలరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి ప్రారంభం నాటినుండి ఈ పోస్టులు ఖాళీగానే ఉన్నాయని ఫార్మ శిష్టులు లేకపోవడం వలన రోగులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే శిరీష సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

శాకాంబరిదేవిగా విజయదుర్గ

విశాలాంధ్ర - సోంపేట : సోంపేటలో వెలసిన శ్రీ విజయదుర్గా అమ్మవారు శుక్రవారం శాకాంబరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మ వారిని దర్శించుకున్న భక్తులు మంత్ర ముగ్దులయ్యారు. అమ్మవారి విగ్రహాన్ని పూర్తిగా కూరగాయలు, ఆకు కూరలతో ఆలయ అర్చకులు అలంకరించడం ఎంతో ఆకర్షణీయంగా మారింది. సరిగ్గా ఇదేరోజున విజయవాడలోను దుర్గాదేవి ఆలయంలో అమ్మవారు శాకాంబరిదేవిగానే దర్శనమిచ్చారు.

తుఫాను కేంద్రాలను అధికారులు సంయుక్తంగా సందర్శించాలి

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : తుఫాను కేంద్రాలను అధికారులు సంయుక్తంగా సందర్శించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. తుఫాను సందర్భంగా జిల్లాలో తుఫాను ప్రభావిత ప్రాంతాల ముందస్తు చర్యలు, శానిటేషన్, తదితర అంశాలపై ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్‌తో కలిసి మండలాల్లోని తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డీలుతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఉన్న కాలువలు, బ్యారేజీలను రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ అధికారులు కలసి జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని ఆయన ఆదేశించారు. జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు, లారీ ప్రమాదానికి గురైనట్లు ఆయన గుర్తు చేశారు. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. తాగు నీరు వేడి చేసి త్రాగే విధంగా ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డీలు ద్వారా తెలియజేయాలన్నారు. అన్ని తుఫాను కేంద్రాలను సందర్శించి పరిశీలించాలన్నారు. సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని చెప్పారు. నదులు, కాలువలు, చెరువులు ఎక్కడైనా పాడైతే తక్షణమే మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలుపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ తాగునీటికి సంబంధించి సరఫరాపై వివరించారు. వర్షాలకు చెట్లు కూలినా వాటిని తొలగించేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. సిబ్బందిని అప్రమత్తంగా ఉంచినట్లు చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు, జిల్లాలో కురుస్తున్న ప్రస్తుత వర్ష పాతం, 44 ఎంఎం వర్ష పాతం నమోదు అయినట్లు చెప్పారు. వంశధార, గొట్టాబ్యారేజ్ లోకి వచ్చే నీరు ఎంత వరకు ఉందని ఆరా తీశారు. వంశధార పరీవాహక ప్రాంతాల దృష్టి సారించాలని ఎస్ఈని ఆదేశించారు. వంశధార ఎస్ఈ రాంబాబు మాట్లాడుతూ వంశధారలోకి వచ్చే నీరు తక్కువగా ఉందన్నారు. 1900 క్యూసెక్కుల నీరు వచ్చిందని తెలిపారు. బ్యారేజీలలో ఏ విధమైన సమస్యలు ఉన్నాయా లేదా జెసి అడుగగా అంతా బాగుందని ఎస్ఈ చెప్పారు. ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం బ్యారేజీలోకి వచ్చే నీరు ప్రస్తుతం తక్కువగా ఉందన్నారు. వంశధార, ఇరిగేషన్ ఎస్ఈ లు అప్రమత్తంగా ఉండాలని జెసి ఆదేశించారు. చెరువు గట్టులు సరిగా ఉన్నది లేనిది ఆయన అడిగి తెలుసుకున్నారు. ముందస్తు తీసుకున్న చర్యలు పై ఎస్ఈ రాంబాబు వివరించారు. ఆర్డబ్ల్యుఎస్ ఈఈ మాట్లాడుతూ భారీ వర్షాలకు అందరు కార్యదర్శులను ఇప్పటికే అప్రమత్తం చేసినట్లు చెప్పారు. డిపిఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వేడి చేసే నీరు త్రాగాలని ప్రజలకు తెలియజేస్తామన్నారు. వంతెనలు ఏవైనా శిధిలాస్థలో ఉన్నాయా, రహదారులు పాడైనాయా అలాంటి వాటిని గుర్తించారా లేదని జెసి అడుగగా ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని ఎస్ఈ జాన్ సుధాకర్ వివరించారు. ఎపిఈపిడిసియల్ ఎస్ఈ మాట్లాడుతూ వర్షాలకు సంబంధించి అన్ని విధాలా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ పై డిఎంహెచ్ఓ డాక్టర్ బి. మీనాక్షి మాట్లాడుతూ భారీ వర్షాలకు సచివాలయం స్థాయి నుండి గర్భిణులు జాబితా సిద్ధంగా ఉంచామని, వైద్యాధికారులను అప్రమత్తం చేసినట్లు వివరించారు. బ్లడ్ బ్యాంక్స్, తదితర అంశాలపై తెలిపారు. జిల్లా ఎస్పీ కె. వి. మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో బోట్లు ఎక్కడైతే ఉన్నాయో అవి ఖండీషన్ లో ఉన్నాయో లేదో చూడమని సంబంధిత పోలీసులకు తెలియజేస్తామన్నారు. విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ నుండి అవసరమైతే బలగాలను తీసుకురావచ్చన్నారు. ఫోన్లు పనిచేయకపోతే మేన్ ప్యాక్ లు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖ పై జెడి శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం వరకు కురిసే వర్షాలకు రైతులు సంతోషంగా ఉన్నట్లు చెప్పారు. మత్స్య శాఖ జెడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్స్యకారులను అప్రమత్తం చేసినట్లు చెప్పారు. గజ ఈతగాళ్లు సిద్ధంగా ఉంచుకోవాలని జెసి ఆదేశించారు. వల్నరబుల్ పాయింట్లు, హేబిటేషన్లును గుర్తించి జాబితా అందజేయాలన్నారు. లైఫ్ జాకెట్స్ ఎన్ని అవసరముంటాయి, తదితర వివరాలపై ఆరాతీసి తక్షణమే తీసుకొనేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అగ్నిమాపక శాఖ నుండి భారీ వర్షాలకు అంతా అప్రమత్తంగా ఉన్నట్లు చెప్పారు. డియస్ఓ బి.శాంతి శ్రీ మాట్లాడుతూ నిత్యావసర సరుకులు తీసుకున్న చర్యలు పై వివరించారు. ఐసీడీఎస్ భవనాలు శిధిలావస్థలో ఉన్న కేంద్రాలను వేరే ప్రాంతాలకు తక్షణమే మార్చేందుకు చర్యలు చేపట్టాలని జెసి ఆదేశించారు. అవసరమైతే స్కూల్స్ భవనాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటుకు సిద్ధంగా ఉంచాలని డిఈఓను జెసి ఆదేశించారు. తుఫాను కేంద్రాలు జిల్లాలో 32 భవనాలు ఉండగా 9 మాత్రమే వినియోగానికి ఉపయోగకరంగా ఉన్నట్లు డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ భరత్ నాయక్, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, జడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం ఆర్డీఓ సిహెచ్. రంగయ్య, డిపిఓ వెంకటేశ్వరరావు, సిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఐసీడీఎస్ పీడీ బి. శాంతి శ్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, డిటిసి చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. మీనాక్షి, వ్యవసాయ శాఖ జెడి శ్రీధర్, డిటిసి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల ఎమ్మెల్యేతో విజయనగరం ఎంపీ భేటీ

విశాలాంధ్ర - రణస్థలం : విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు(ఎన్ఈఆర్) తో మర్యాద పూర్వక భేటీ జరిగింది. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని పలు అంశాల పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముప్పిడి సురేష్, లంక ప్రభాకర్ రావు, చిన్న మౌళి, వెలిచేటి సురేష్, శ్రీరాములు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇసుకలపేట డీలర్ మృతి

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలం లోని తొగరాం పంచాయతీ పరిధి ఇసుకలపేట గ్రామం పౌరసరఫరాల విభాగం నిత్యవసర సరుకులు పంపిణీ డీలర్ గురుగుబెల్లి వెంకటనారాయణ (దుబాయ్ నాయుడు) (38) శుక్రవారం మృతి చెందారు. రెండు రోజుల క్రితం జ్వరంతో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు శ్రీకాకుళంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందించారు. ఇంతలో గుండె పోటు రావడంతో ఆరోగ్యం క్షీణించింది. అత్యవసర వైద్య సేవలు అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో శుక్రవారం మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతునికి భార్య శ్రీ లక్ష్మి, కుమారుడు హరి నారా యణ (ఇంటర్) కుమార్తె రిషిత (పదో తరగతి)ఉన్నారు. డీలర్‌గా ఉంటూ మొబైల్ రేషన్ వాహనాన్ని కొత్తవలస తొగరాం, కలివరం గ్రామాల్లో డీలర్ల ద్వారా రేషన్ బియ్యం అందించేవాడు. ప్రతి ఒక్కరితో కలివిడిగా ఉండే వెంకటనారాయణ మృతి చెందడం పై చుట్టుపక్క గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబం అనాధగా మిగిలారు.

బీటెక్ 4,6 సెమిస్టర్ల పరీక్ష ఫీజు ఈ నెల 25లోగా చెల్లించాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలోని 4,6 సెమిస్టర్ పరీక్షల ఫీజును ఈ నెల 25వ తేదీలోగా చెల్లించాలని డీన్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లించిన విద్యార్థులు 30న హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. నాలుగో సెమిస్టర్ థియరీ పరీక్షలు ఈ నెల 31 నుంచి, ఆరో సెమిస్టర్ పరీక్షలు ఆగస్టు 1వ తేదీ నుంచి జరుగుతాయన్నారు. ఒక్కో సెమిస్టర్లో అన్ని సబ్జెక్టుకు కలిపి 1,050 రూపాయలు చెల్లించాలన్నారు.

108 అంబులెన్స్ లు తనిఖీ

విశాలాంధ్ర - టెక్కలి : ఆంధ్రప్రదేశ్ లో అత్యవసర పరిస్థితుల్లో ప్రజల కొరకు ప్రారంభించ బడ్డ 108 పనితీరు ను టెక్కలి డివిజన్ పర్యవేక్షణ అధికారి యం రంగప్రసాద్ పరిశీ లించారు. ఈ సందర్భంగా శుక్రవారం టెక్కలి లో వున్న రెండు 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ చేసి వెహికల్ లో ఉన్న పరికరాలు, మందులు, మరియు రికార్డులను పరిశీలించారు. పేద ప్రజలకు 108 సేవలు సక్రమంగా అందాలని 108 సిబ్బంది ఈయంటి దేవాది శ్రీనివాస రావు, పైలట్ దుర్గారావు లకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టెక్కలి మండల ంలో ఉన్న ప్రజలందరూ ఈ 108 సేవలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.

హెల్మెట్ లేని ప్రయాణం నేరం

విశాలాంధ్ర - జలుమూరు : ప్రభుత్వాలు పోలీసు ఉన్నత శాఖ అధికారులు పదే పదే హెల్మెట్ ధరించి ప్రయాణం సాగించాలని సూచనలు ఇస్తూ హెచ్చరికలు చేస్తున్న కుటుంబాలతో సైతం దానికి విరుద్ధంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. అనేక దఫాలుగా పోలీస్ అధికారులు రహదారులపై మాటువేసి తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ వాహనచోదకులు యదేచ్ఛగా ప్రయాణాలు సాగిస్తున్నారు.

నదుల అనుసంధానికి కట్టుబడి ఉన్నాం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఆంధ్రా ప్రాంతంలో ప్రతీ ఎకరానికి సాగు నీరు ప్రతి ప్రాంతానికి త్రాగు నీటిని అందివ్వడానికి ప్రభుత్వాలు కృత నిశ్చయంతో ఉన్నాయని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌తో కలసి మున్సిపల్ సమావేశ మందిరంలో గ్రామీణ నీటి సరఫరా, నీటి పారుదల శాఖల అధికారులతో సమీక్షించారు. సమీక్షా సమావేశానికి హాజరైన అధికారులు పొంతన లేని సమాధానాలతో తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసారు. ఎమ్మెల్యేతో పాటు ముందుగా ఆయన ఇచ్ఛాపురం ఇలవేల్పు శ్రీ స్వేచ్ఛావతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటి, అర్చకులు నర్సింహమూర్తి ఆచార్యులు, ప్రభా మహాపాత్రోలు పూర్ణ కళశాలతో స్వాగతించి పూజలు జరిపించారు. పాత బస్టాండ్ కూడలి వద్ద స్వర్గీయ కేంద్ర మంత్రి కింజరాపు యర్రంనాయుడు విగ్రహానికి పూలమాలతో అలంకరించి నివాళులు అర్పించారు. మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్న ఇద్దరినీ మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్‌తో కలిసి ఛైయిర్‌పర్సన్ పిలక రాజలక్ష్మీ స్వాగతం పలికారు. అనంతరం కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, ఆర్డీఓ భరత్‌నాయక్‌తో కలిసి సమీక్షలో పాల్గొని నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై నిప్పులు చెరిగారు. జిల్లాలో వంశధార,నాగావళి, మహేంద్రతనయ, బహుదా నదుల అనుసంధానంతో నీటి కొరత తీర్చడానికి కట్టుబడ ఉన్నామని ఉద్ఘాటించారు. నదులు అనుసంధానం చేయడంపై ప్రత్యేక దృష్టి పెడతానని, కష్టపడి పనిచేయడం వలన అభివృద్ధి సాధ్యమవుతుందన్న కేంద్ర మంత్రి, నియోజకవర్గంలో అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు. గతంలో తన తండ్రి ఉద్దానంలో 256 గ్రామీణ ప్రాంతాలకు త్రాగు నీరు అందిస్తే, 700కోట్లు ఖర్చుతో ఏర్పాటు చేసిన ఉద్దానం జల మిషన్ ద్వారా ఎన్ని గ్రామాలకు నీరందించారన్న ప్రశ్నకు డి.ఈ సుగుణాకర్ నీళ్ళు నమిలారు. అంతలో కల్గజేసుకున్న ఎమ్మెల్యే నీటి పారుదల శాఖను మెఘా కంపెనీకి అమ్మెసారా అని ప్రశ్నించారు. గత ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసిన నీటి ఫధకంతో ఎన్ని గ్రామాల్లో ఇంటింటి కొళాయిలతో నీరందిస్తున్నారన్న ప్రశ్నకు 36 గ్రామాలకు నీరు అందుతుందన్న సమాధానంతో, ఈ మాత్రానికే అన్ని కోట్ల నిధులు ఎందుకని నిలదీయడంతో అధికారులు మిన్నకుండిపోయారు. 610 కోట్లతో ఒక ప్రణాళికను అప్పగిస్తే ఇప్పటి వరకు 10% కూడా పూర్తి చేయకపోవడం 810 గ్రామాలకు సాగు నీరు అందించవలసి ఉండగా 67 గ్రామాలకు నీటిని అందించడంపై అధికారులకు వివరాలు అడగగా పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. ప్రజాప్రతినిధులకు ఇటువంటి తప్పుడు సమాచారం ఇవ్వడం చాలా బాధాకరమని కేంద్ర మంత్రి అన్నారు. కొంతమంది అధికారులు గత వైసీపీ ప్రభుత్వంలో నిధులు అందకపోవడం వలన కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి సుమారుగా 59 కోట్ల రూపాయలు అవసరం ఉంటాయని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. జిల్లాలోనే అత్యధికంగా 44వేల ఎకరాల ఆయకట్టు సాగు ఉన్న నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో నిధుల సమస్యలతో పనులు చేయలేకపోయామని, ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్నందున తాము పని చేయగలమనే నమ్మకం కల్గుతుందని పలువురు అధికారులు అన్నారు. బాహుదాపై 11 ఓపెన్ హెడ్ ఛానల్స్, పైడిగాం, గంగా సాగరం మిని రిజర్వాయర్‌లను పూర్తిగా వినియోగంలోకి తెస్తే రైతంగానికి మేలు జరుగుతుందని కేంద్ర మంత్రికి, ఎమ్మెల్యేకు వివరించారు.తాము ప్రజల అభిమానంతో బాధ్యతలు చేపట్టామని, నమ్మి ఓట్లేసిన వారికి న్యాయం చేయడం తమ బాధ్యత అని, ఉద్యోగులు కూడా విధి నిర్వాహణలో బాధ్యతాయుతంగానే ఉండాలని హితవు పలికారు. గతంలో 2014-2019లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంజూరైన పథకం ద్వారా మున్సిపాలిటీ మొత్తానికి త్రాగునీటిని అందించే పథకం పనులు ఇప్పటికీ జరుగుతున్నాయని గత ప్రభుత్వం ద్వారా నిధులు రాక లక్ష్యాన్ని చేరుకోలేకపోయామని, నిధులు కావాలన్న ఎస్.ఈ వివరిస్తుండగా, మాటలు చెప్పడం కాదు రాబోయే రోజుల్లో మున్సిపాలిటీలో 23వార్డులకు పూర్తి స్థాయిలో నీటిని అందివ్వాలని ఎమ్మెల్యే అన్నారు. జనసేనపార్టీ నియోజకవర్గ బాధ్యుడు దాసరి రాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు సమీక్ష సమావేశానికి హాజరై స్థానిక సమస్యలను చర్చించారు.

తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన సత్కారం : కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా నియోజకవర్గంలో అడుగుపెట్టి మున్సిపాలిటీలో సమీక్ష నిర్వహించిన కింజరాపు రామ్మోహన్ నాయుడు, వరుసగా మూడవసారి అత్యధిక మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌ను పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించి, అభినందించారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాళ్ళ ధర్మారావు, తన సతీమణి 21వార్డు కౌన్సిలర్ వెంకటలక్ష్మి, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడు కాళ్ళ జయదేవ్‌లు వెండి కిరీటాలను అలంకరించి తమ అభిమానాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతు పార్టీ శ్రేణులు ఆదరాభిమానాలే తమకు అత్యంత శక్తిని ఇస్తున్నాయని, కార్యకర్తలకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని అన్నారు. నియోజకవర్గంలో వివిధ కేడర్లలోని పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.